




# కరపత్రం

SINCE 2014

సోమవారం మే 04, 2026 | సంపుటి : 2 | సంచిక : 203 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


## 'మోదీ తత్వం'పై విశ్వవిద్యాలయ పాఠ్యాంశం

- మహారాజా సాయాజీరావ్ విశ్వవిద్యాలయం కొత్త కోర్సు
- నరేంద్ర మోదీ తత్వం పాఠ్యాంశంలో
- ఆర్ఎస్ఎస్ చరిత్ర చేర్చింపు
- ప్రజాకర్షక నాయకత్వంపై ఫోకస్
- డిజిటల్ జాతీయత, పౌరసత్వం అంశాలు



వడోదరా:
గుజరాత్‌కు చెందిన మహారాజా సాయాజీరావ్ విశ్వ విద్యాలయం- 'సోషియాలజీ ఆఫ్ పేట్రియాటిజం' (దేశభక్తికి సంబంధించిన సామాజిక శాస్త్రం) అనే రెండేళ్ల కోర్సును ప్రవేశపెట్టింది. ఇందులో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రజాకర్షక నాయకత్వాన్ని విశ్లేషించే పాఠ్యాంశంతోపాటు ఆరెస్సెస్ చరిత్రను కూడా చేర్చామని విశ్వవిద్యాలయ అధికారి ఒకరు తెలిపారు. "మోదీ తత్వాన్ని వైజ్ఞానికంగా విశ్లేషించడంతోపాటు ఈ కోర్సు ద్వారా సామాజిక సంస్కర్తలైన ఛత్రపతి శివాజీ మహారాజ్, 3వ గైక్వాడ్ వంటివారు చేసిన పనులపై అవగాహన కల్పిస్తాం" అని విశ్వవిద్యాలయ సామాజిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వీరేంద్ర సింగ్ తెలిపారు. "మీకు నచ్చినా నచ్చకపోయినా ప్రధానమంత్రి మోదీ నేతృత్వాన్ని, రాజకీయ రంగంలో ఆయనకున్న ప్రజాకర్షణను చర్చించక తప్పని పరిస్థితి ఉంది. మోదీ ఒక రాజకీయ శక్తిగా దీర్ఘకాలం నిలిచిపోతారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన సామాజిక శాస్త్ర పితామహుడు మ్యాక్స్ వెబర్‌లోని ప్రజాకర్షక నాయకత్వ లక్షణాలు మహాత్మా గాంధీలో, మార్టిన్ లూథర్ కింగ్‌లో కూడా కనిపిస్తాయి. ప్రధాని మోదీలోనూ అదే తరహా ప్రజాకర్షణ కనిపిస్తుంది. దీనిపై శాస్త్రీయ విశ్లేషణ అవసరం" అని వీరేంద్రసింగ్ అన్నారు. మోదీ తత్వంపై ప్రవేశపెట్టిన పాఠ్యాంశంలో డిజిటల్ జాతీయతావాదం - మీడియా, పౌరసత్వం - అసమ్మతి, ప్రపంచీకరణ - వేర్పాటు రాజకీయాలు వంటి విషయాలు ఉంటాయని ఆయన వివరించారు.

## తెలంగాణ కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం

- రెండు ఖాళీల్లో ఒకటి ఎస్టీలకు కేటాయించే అవకాశం
- పలువురు మంత్రులకు ఉద్వాసన పలికి కొత్త వారికి ఛాన్స్
- తెలంగాణ కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం



రాష్ట్రంలో మంత్రి వర్గంలో మార్పులు, కొత్త వారికి అవకాశం కల్పించడంపై కొనసాగుతున్న సస్పెన్స్.. మరికొన్ని రోజులు సాగనుంది. త్వరలోనే తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ, ప్రక్షాళన ఉంటుందనే వార్తలు వస్తున్న వేళ.. అది ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం 5 రాష్ట్రాల ఎన్నికలు పూర్తి కాగా.. సోమవారం ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఈ నేపథ్యంలోనే కేరళలో కాంగ్రెస్ కూటమి యూడీఎఫ్‌కు మెజార్టీ వస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనాల మధ్య.. హస్తం పార్టీ హైకమాండ్.. అటు వైపు దృష్టి పెట్టనుంది. ఈ క్రమంలోనే తెలంగాణ కేబినెట్ విస్తరణ ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

మిగతాద్ది 2 లో

## 'జాబ్ క్యాలెండర్ ప్రకారం ఒక్క ఉద్యోగమైన భర్తీ చేశారా?'

- టి. హరీష్ రావు కాంగ్రెస్‌పై ఫైర్
- నిరుద్యోగులకు నోటిఫికేషన్లు లేవని విమర్శ
- రేవంత్ రెడ్డి హామీలు నెరవేర్చలేదని ఆరోపణ
- 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ? ప్రశ్న
- జాబ్ క్యాలెండర్ "జాబ్‌లెస్" అయిందని కామెంట్
- వెంటనే ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్
- లేకపోతే ముట్టడిస్తామని వార్నింగ్



సిద్దిపేట:
కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందంటూ ధ్వజమెత్తారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్‌రావు. నిరుద్యోగులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తుంటే.. సీఎం రేవంత్ మాత్రం ఆ నోటిఫికేషన్ వద్దంటున్నారని మండిపడ్డారు. రోజు(శనివారం, మే 5వ తేదీ) సిద్ధిపేట జిల్లా జిల్లా గ్రంథాలయంలో ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులతో ఇంటరాక్ట్ అయ్యారు హరీష్‌రావు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. ' నిరుద్యోగులు నోటిఫికేషన్ వద్దంటున్నారని సీఎం రేవంత్ చెబుతున్నారు. కానీ నిరుద్యోగులు నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారు. రాహుల్ గాంధీని అశోక్ నగర్ తీసుకువచ్చి మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలని నమ్మించారు.
ఆనాడు నమ్మించి..నేడు వంచించడం కాంగ్రెస్ నైజం. సెంట్రల్ లైబ్రరీలో పోలీసులతో నిరుద్యోగులపై రేవంత్ దాడి చేయిస్తున్నారు. దీ=ూ హయాంలో 1.60 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశాం. కాంగ్రెస్ వచ్చాక భర్తీ చేసింది కేవలం 16 వేల ఉద్యోగాలని సీఎం రేవంత్ అసెంబ్లీలో చెప్పారు. మిగిలిన 1.84 లక్షల ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేస్తారో సీఎం సమాధానం చెప్పాలి.
పోలీస్ శాఖలో 19 వేల ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని డీజీపీ చెప్పారు. మరి 5 వేల ఉద్యోగాలకే ప్రభుత్వం అనుమతి ఇచ్చి..మిగతా 14 వేల పోస్టులను ఎందుకు ఆపుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో 40 వేల పోలీస్ ఉద్యోగాలను భర్తీ చేశాం. విద్యా కమిషన్ రిపోర్ట్‌ని సీఎం రేవంత్ ఎందుకు బయటపెట్టడం లేదు. రాష్ట్రంలో 30 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉన్నాయి.
మెగా డీఎస్సీ కాస్త దగా డీఎస్సీ అయిపోయింది. రేవంత్ నీ డ్రామాలు బంద్ చేయి. చిల్లర మాటలు కాదు కావాల్సింది...జాబ్ నోటిఫికేషన్ కావాలి. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ అయి చిత్తు కాగితం అయింది. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఒక్క ఉద్యోగమైన భర్తీ చేశారా?, నీ కోసం పని చేసిన నిరుద్యోగులే రేపు రేవంత్‌ని బొందపెడతారు. తక్షణమే జాబ్ నోటిఫికేషన్ విడుదల చేసి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలి. లేదంటే నిరుద్యోగులతో సెక్రటేరియట్ ని ముట్టడిస్తాం' అని హెచ్చరించారు.



## తెలుగురాష్ట్రాల్లో భారీ వర్షం

ఎండలతో అల్లాడుతున్న తెలుగురాష్ట్రాలను వరుణుడు కాస్త చల్లబరిచారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో ( ఆదివారం) భారీ వర్షాలు కురిశాయి. ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. తిరుమల తిరుపతిలో ఈదురు గాలులతో కూడిన జల్లులు కురిశాయి. కోనసామ జిల్లాల్లోనూ భారీ జల్లులు పడ్డాయి. అకాల వర్షాలతో పంట నష్టం ఉండే అవకాశం ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.
తెలంగాణలో పలు జిల్లాల్లో భారీగా వర్షం కురిసింది. నల్లగొండ, పెద్దవూర, తిప్పర్తిలో భారీ జల్లులు కురిశాయి. గుర్రంపూడి, సూర్యాపేట, కోదాడలో కుండపోతగా జల్లులు పడుతున్నాయి. భారీగా కురిసిన వర్షం దాటికి హ్నరీజుర్‌నగర్‌లో వృక్షాలు నేలకొరిగాయి. మిర్యాలగూడ, నకిరికేల్‌లో భారీ జల్లులు పడ్డాయి. సిద్ధిపేటలో భారీగా వర్షం కురవడంతో ఐకేపీ కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడిసింది. ఇన్నిరోజులు భానుడు భగభగలతో అల్లాడిపోయిన ప్రజలు ఒక్కసారిగా వరుణుడు కరుణించడంతో కాస్త సేద తీరారు.




## 'ఇది అంతరాష్ట్ర దొంగల ముఠా పనే'

కరీంనగర్:
కరీంనగర్ పీఎంజే జ్యువెలరీ షాప్‌లో దొంగతనానికి పాల్పడింది అంతరాష్ట్ర దొంగల ముఠానే అని తెలిపారు మల్టీజోన్ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి. దొంగలు ఎవరూ మాస్కులు పెట్టుకోలేదని, వారి ముఖాలను ఐడెంటీఫై చేశామన్నారు. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

## సీపీపై విరుచుకుపడ్డ పాడి కౌశిక్ రెడ్డి

- పాడి కౌశిక్ రెడ్డి సీపీపై ఫైర్
- కరీంనగర్ ఘటనపై పోలీసులద వైఫల్యం ఆరోపణ
- నిందితులు ఇంకా పట్టుబడలేదని విమర్శ
- భద్రతపై ప్రశ్నలు
- రేవంత్ రెడ్డి రాజీనామా డిమాండ్
- బండి సంజయ్ కుమార్ రాజీనామా కోరింపు
- సీపీ సస్పెన్షన్ డిమాండ్



కరీంనగర్:
కరీంనగర్ నడిబొడ్డున జ్యువెలరీ షాపులోదొంగతనం జరిగి, అక్కడ కాల్పుల ఘటన జరగడం దురదృష్టకరమన్నారు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి. కరీంనగర్‌లో తెలంగాణ భద్రతా ఉందా? లేదా అని ప్రశ్నించారు. ఈ మేరకు కరీంనగర్ సీపీపై విరుచుకుపడ్డారు కౌశిక్‌రెడ్డి. పదకొండు గంటలకు సంఘటన జరిగితే ఇప్పటివరకు నిందితులను పట్టుకోలేదని, సీపీ ఏం చేస్తున్నారని మండిపడ్డారు. 'కరీంనగర్‌లో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారు. పోలీస్ వ్యవస్థ డేంజర్ లో ఉంది. గాయపడ్డ నలుగురికి ఏమన్నా జరిగితే బాధ్యత ఎవరిది..,?, పదకొండు గంటలకు సంఘటన జరిగితే ఇప్పటివరకు నిందితులను పట్టుకోలేదు. కరీంనగర్ సీపీ గడ్డి పీకుతుండా...?, వెపన్స్ పట్టుకుని కరీంనగర్‌లోకి ఎలా వచ్చారు..?, హోంశాఖ మంత్రిగా రేవంత్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా బండిసంజయ్ రాజీనామా చెయ్యాలి. సీపీని సస్పెండ్ చేయాలి' అని డిమాండ్ చేశారు.

## తెలంగాణలో న్యూట్రిషన్ నెక్స్ట్ తయారీ ప్లాంటు

హైదరాబాద్:
పెంపుడు జంతువుల ఆహారోత్పత్తులకు సంబంధించి తెలంగాణలోని వర్గల్‌లో అత్యాధునిక తయారీ కేంద్రాన్ని 2027 ఆర్థిక సంవత్సరం నాటికి ప్రారంభించనున్నట్లు న్యూట్రిషన్ నెక్స్ట్ సహ వ్యవస్థాపకులు వెంకట ధర్మేంద్ర బొప్పన తెలిపారు. కొత్తగా పిల్లుల కోసం పేరెంట్ పేరిట, శునకాల కోసం బోనస్ పేరిట ట్రీట్స్ ఆహారోత్పత్తులను ప్రవేశపెట్టిన సందర్భంగా ఆయన ఈ విషయం తెలిపారు.







## ఎస్ఐఆర్‌పై ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ సమీక్ష

- SIR కార్యక్రమంపై చర్చ
- ఓటర్ల జాబితా సవరణ కీలకమని వ్యాఖ్య
- డబుల్, ఫేక్ ఓట్లు లేకుండా చర్యలు
- కొత్త ఓటర్ల నమోదు వేగవంతం చేయాలని సూచన
- యువత, మహిళలపై ఫోకస్
- బూత్ లెవల్ అసిస్టెంట్స్ (BLA) నియామకం, శిక్షణ
- కార్యకర్తలు ఇంటింటికీ అవగాహన కల్పించాలని పిలుపు

హైదరాబాద్:
గాంధీభవన్ లో మాజీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ గారి ఆధ్వర్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ లు మరియు కోఆర్డినేటర్లు విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఎన్నికల సంఘం చేపట్టిన "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' కార్యక్రమంపై లోతైన చర్చ జరిపి, భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

## కేసీఆర్ శకం ముగిసింది..

### ఆయన దేశంలోనే అత్యంత అవినీతిపరుడు : ఎంపీ అర్వింద్




నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ మరోసారి కేసీఆర్ పై నిప్పులు చెరిగారు. అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శనాస్త్రాలు సంధించారు. కేసీఆర్‌కు మతిస్థిమితం తప్పింది.. ఆయన శకం ముగిసిందంటూ అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలోనే కేసీఆర్ అత్యంత అవినీతి పరుడని ఆరోపించారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ, ఔటర్ రింగ్ రోడ్డులోనూ అవినీతికి పాల్పడ్డారని అన్నారు. డ్రగ్స్ ను రాష్ట్రానికి పరిచయం చేసిందే కేసీఆర్ అని

## 'ఇది అంతరాష్ట్ర దొంగల ముఠా పనే'

మొదటిపేజీ తరువాయి

దొంగల్లో ఒక అతను తెలుగులో మాట్లాడితే, మరొకరు హిందీలో మాట్లాడారన్నారు. ఈ తరహా ఘటన తాజాగా చందానగర్‌లోనూ జరిగిందన్నారు ఐజీ.
కరీంనగర్ పీఎంజే జ్యువెలరీ షాప్‌లో దోపిడీ కేసుకు సంబంధించి సిసిటీవీ ఫుటేజ్ క్లూస్ టీమ్స్ ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తున్నాం. కిలో వరకు బంగారు ఆభరణాలు దొంగిలించినట్లు సిబ్బంది చెప్తున్నారు. ఎంత జ్యువెలరీ పోయింది అనేది లెక్కలు తేలిన తర్వాత చెప్తాం. దొంగలు వాహనాలు మార్చుతూ పారిపోతున్నారు.' అని ఆయన పేర్కొన్నారు. దొంగల కోసం 12 దర్యాప్తు బృందాలతో గాలిస్తున్నామన్నారు. ఐదుగురు నిందితులు దోపిడీకి పాల్పడ్డారని తెలిపారు. నార్త్ ఇండియాకు చెందని గ్యాంగ్‌గా అనుమానిస్తున్నామన్నారు.

## తెలంగాణలో న్యూట్రిషన్ నెక్ట్స్ తయారీ ప్లాంటు

మొదటిపేజీ తరువాయి

అంతర్జాతీయ పోషకాహార ప్రమాణాలకి అనుగుణంగా వీటిని తయారు చేస్తున్నట్లు చెప్పారు. 2027 నాటికి పెంపుడు జంతువుల సంరక్షణ ఉత్పత్తుల మార్కెట్ వార్షికంగా 5.2 శాతం వృద్ధి రేటుతో 8.6 బిలియన్ డాలర్ల స్థాయికి వృద్ధి చెందనుందని వ్యవస్థాపకుడు, సీఈవో సి. ప్రహర్ష తెలిపారు. తెలిపారు.
ఇందులో ఆహారం, ట్రీట్స్ విభాగం గణనీయంగా వృద్ధి చెందుతోందని, 2.52 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందనే అంచనాలు ఉన్నాయని వివరించారు. కార్యకలాపాలు ప్రారంభించిన తొలి ఏడాదిలోనే రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు పుణె, ముంబై తదితర ఐదు ప్రధాన మెట్రోపాలిటన్ నగరాల్లోను విస్తరించినట్లు చెప్పారు.

## ఎస్ఐఆర్‌పై ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ సమీక్ష

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అత్యంత కీలక అంశమని పేర్కొన్నారు. మల్కాజ్గిరి కార్పొరేషన్ లో ఎక్కడా దొంగ ఓట్లు, డబుల్ ఓట్లు ఉండకుండా ప్రతి బూత్ స్థాయిలో పర్యవేక్షణను బలోపేతం చేయాలని, అర్హత కలిగిన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా క్షేత్ర స్థాయిలో కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, సవరణలు వంటి ప్రక్రియలను వేగవంతం చేయాలని, యువత, మహిళలు మరియు కొత్తగా అర్హత పొందిన వారిని ప్రత్యేకంగా గుర్తించి నమోదు చేయించాలన్నారు. ఈ దిశగా పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు.
బూత్ స్థాయిలో సమర్థవంతమైన వ్యవస్థ కోసం వెంటనే "బూత్ లెవల్ అసిస్టెంట్స్" నియామకాన్ని పూర్తి చేసి, వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కార్యకర్త ఈ బాధ్యతను కర్తవ్యంగా భావించి పనిచేస్తేనే భవిష్యత్ ఎన్నికల్లో విజయానికి బలమైన పునాది పడుతుందని స్పష్టం చేశారు,మరియు డివిజన్ అధ్యక్షుల ఎన్నిక ప్రక్రియ కూడా పూర్తి చేయాలని అన్నారుఈ కార్యక్రమంలో మధుయాష్కి గారు,జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ గారు,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి గారు. ఉప్పల్ నియోజకవర్గం కోర్డినేటర్ శశికళ యాదవ్ గారు,బండి రమేష్ గారు,కోలన్ హనుమంత్ రెడ్డి గారు,తదితరులు పాల్గొన్నారు

## కేసీఆర్ శకం ముగిసింది..

మొదటిపేజీ తరువాయి

జీవన్ రెడ్డిని పార్టీలో ఎందుకు చేర్చుకున్నారో కనీసం కేసీఆర్‌కే తెలియదని, దీనివల్ల జగిత్యాల ప్రజలు అయోమయానికి గురవుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మత్తుకు బానిసలుగా మార్చిందని మండిపడ్డారు.సీఎం రేవంత్ రెడ్డికి పాలనపై కనీస అవగాహన లేదని, పరిపాలనలో ఆయన పూర్తిగా ఫెయిల్ అయ్యారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ గాలికొదిలేసిందని, ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ధ్వజమెత్తారు. జిల్లాకు చెందిన ప్రభుత్వ సలహాదారులు ఏం చేస్తున్నారని ఆయన నిలదీశారు.రాష్ట్రానికి ప్రధాని మోదీ రాకను స్వాగతిస్తూ.. సుమారు 7,800 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు మోదీ శ్రీకారం చుట్టబోతున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉచిత రేషన్ ఇస్తున్నది కేంద్రమేనని, మహిళా రిజర్వేషన్లను కాంగ్రెస్ అడ్డుకుని మహిళా లోకాన్ని మోసం చేసిందని దుయ్యబట్టారు. పసుపు రైతులకు ఈరోజు వస్తున్న అధిక ధరలకు ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయాలే కారణమని స్పష్టం చేశారు.వచ్చే ఎన్నికల్లో అటు బిఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ పార్టీలు కొట్టుకుపోవడం ఖాయమని.. బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరని ఎంపీ అర్వింద్ ధీమా వ్యక్తం చేశారు.

## తెలంగాణ కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం

మొదటిపేజీ తరువాయి

ఇక కేబినెట్ విస్తరణలో.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన వారికే కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోద ముద్ర వేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అదే సమయంలో ఇప్పటికే కేబినెట్‌లో ఉన్న పలువురు మంత్రుల వ్యవహార శైలిపై హైకమాండ్ అసంతృప్తితో ఉన్న నేపథ్యంలో వారిని తప్పించి.. కొత్తవారికి అవకాశం కల్పించే సూచనలు కూడా కనిపిస్తున్నాయి.
ఇక ఇప్పటికే మంత్రివర్గంలో రెండు ఖాళీలు ఉండగా.. మంత్రులను తప్పిస్తే మరింత మందికి అవకాశాలు రానున్నాయి. ఇక ఇప్పటికే ఉన్న 2 ఖాళీల్లో ఒకటి ఎస్టీలకు కేటాయించే సూచనలు ఉన్నాయి. దీంతో బాలూ నాయక్, రామచంద్రు నాయక్ వంటి వారు ఆ కేటగిరీలో మంత్రి పదవి కోసం ఎదురుచూస్తున్నారు. డిప్యూటీ స్పీకర్ పోస్టుకు గతేడాది రామచంద్రునాయక్‌ను కాంగ్రెస్ పార్టీ ఫైనల్ చేసినా అది అసెంబ్లీలో ఎంపిక జరగకపోవడంతో ఎటూ తేలలేదు. అంతేకాకుండా గత అసెంబ్లీ సమావేశాల్లో అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్ ఆఫీసును రెడీ చేసినా ఆ ప్రక్రియ మాత్రం ముందుకు సాగలేదు.
ఇక మిగిలిన సీటు కోసం ఎవరిని ఎంపిక చేస్తారనేది ఇప్పుడు తీవ్ర ఆసక్తికరంగా మారింది. కేబినెట్‌లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం లేకపోవడంతో వారికి అవకాశం దక్కుతుందనే ప్రచారం జరుగుతోంది. సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుకు సలహాదారుగా కేబినెట్ మంత్రి హోదాలో మాజీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి ఉన్నారు. కేబినెట్ భేటీలకూ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉన్నారు. ఆయనను కేబినెట్‌లోకి తీసుకోవాలనే ప్రయత్నం ఎప్పటినుంచో జరుగుతుండటంతో మళ్లీ ఆయన పేరు తెరపైకి వస్తోంది.
ఇక అదే జిల్లాకు చెందిన టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు మంత్రివర్గంలో స్థానం దక్కొచ్చనే ప్రచారం జరుగుతున్న వేళ.. తమ ఇద్దరి ఆధ్వర్యంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొనడం గమనార్హం. గతంలో వైఎస్-డీఎస్‌లాగా రేవంత్-మహేష్‌కుమార్‌గౌడ్ జోడి పని చేస్తుందని సీఎం పలు సభల్లో స్పష్టం చేశారు. దీంతో మహేశ్‌కుమార్‌గౌడ్‌ను పీసీసీ చీఫ్‌గానే కొనసాగించనున్నట్లు తెలుస్తోంది.
ఇక కాంగ్రెస్ పార్టీకి అధికారం వచ్చినప్పటి నుంచి మంత్రి పదవిపై ఆశగా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా రేసులో ఉన్నారు. ఈసారి ఆయన ఆశగా కూడా ఉన్నారు. అయితే కోమటిరెడ్డి బ్రదర్స్ విషయంలో హైకమాండ్‌దే ఫైనల్ నిర్ణయం కానుంది. మంత్రి పదవి కోసం చూస్తున్న మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుకు కేబినెట్ హోదాతో.. సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చినా బాధ్యతలు చేపట్టలేదు. వీరితోపాటు.. మల్‌రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మదన్‌మోహన్‌రావు కేబినెట్‌లో చోటుకోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.

## లారీని ఢీకొన్న మరో లారీ : డ్రైవర్ దహనం

టైర్ పంక్చరై ఆగి ఉన్న లారీని వెనుక నుండి మరో లారీ ఢీకొట్టడంతో లారీ డ్రైవర్ సజీవదహనమయ్యాడు. ఈ ఘటన శనివారం కృష్ణా జిల్లా బాపులపాడు మండలం వీరవల్లి జాతీయ రహదారి చెక్ పోస్టు వద్ద జరిగింది. లారీని మరో లారీ ఢీకొట్టడంతో లారీ డ్రైవర్ సజీవదహనమయ్యాడు. వీరవల్లి ఎస్ ఐ సత్యం సురేష్ తన సిబ్బందితో కలిసి ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

## రీపోలింగ్ లోనూ భారీగా ఓటింగ్

**- బారులు తీరి ఓటేసిన జనం - 90శాతం పోలింగ్ నమోదు**

పశ్చిమబెంగాల్ సౌత్ 24 పరగణాల జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన 15 బూత్‌లలో శనివారంనాడు రీపోలింగ్ ముగిసింది. మగ్రహాట్ పశ్చిమ్ అసెంబ్లీ నియోజకవర్గం లోని 11 పోలింగ్ స్టేషన్లు, డైమండ్ హార్బర్‌లోని 4 పోలింగ్ స్టేషన్లలో ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 6 గంటలతో ముగిసింది. 90 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికార వర్గాలు తెలిపాయి.
కాగా, ఉదయం 11 గంటల వరకూ ఎలాంటి ఘటనలు జరగనప్పటికీ ఆ తర్వాత సౌత్ 24 పరగణాల జిల్లాలోని ఫాల్టాలో టీఎంసీ, బీజేపీ మద్దతుదారుల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పోలింగ్ బూత్‌లకు వెళ్లకుండా టీఎంసీ కార్యకర్తలు ఓటర్లను అడ్డుకున్నట్టు బీజేపీ కార్యకర్తలు ఆరోపించగా, ఓటింగ్ పక్రియకు బీజేపీ కార్యకర్తలు అడ్డుపడుతున్నట్టు టీఎంసీ కార్యకర్తలు ఆరోపించారు. దీనికితోడు, ఫాల్టాలో
స్థానికులు ఆందోళన బాటపట్టడం ఉద్రిక్తతలకు దారితీసింది. టీఎంసీ గూండాలు తమను బెదిరిస్తున్నారని, కేంద్ర బలగాలైన సీఏపీఎఫ్‌ను మోహరించి తమకు రక్షణ కల్పించాలని స్థానికులు రోడ్లపైకి వద్ద ఆందోళనలకు దిగారు. అధికారులు వెంటనే స్పందించడంలో సీఆర్‌పీఎఫ్, ఆర్‌పీఎఫ్ దళాలను మోహరించారు. టీఎంసీ గూండాలు బెదిరిస్తున్నారని, వారు గెలిస్తే తమ ఇళ్లు తగులబెడతారని, రక్తపాతం తప్పదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు భారీగా బలగాలను మోహరించినా టీఎంసీ గూండాల హింస, ఆందోళనకు ఆగడం లేదని బీజేపీ ఆరోపించింది. పశ్చిమబెంగాల్‌లోని ఒక స్టాం÷-రగ్‌రూమ్‌ను అనుమతి లేకుండా కొందరు తెరిచారని, దీనిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది. ఈ ఘటనలను ఈసీ సీరియస్‌గా తీసుకుందని, స్థానికులను బెదిరించిన టీఎంసీ గూండాలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించిందని అధికారులు చెప్పారు.

## ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. డీజిల్ పోసుకొని బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపుతోంది. పోలీసుల వివరాల ప్రకారం.. బతుకుదెరువు కోసం నగరానికి వచ్చిన కుటుంబం.. రెండేళ్లుగా బడంగ్‌పేట్ న్యూ మారుతి నగర్‌లో నివాసముంటోంది. ఈ కుటుంబానికి చెందిన ఓ యువతి గండిపేటలోని ఎంజీఐటీ కాలేజీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతోంది. రోజూలాగే కాలేజీకి వెళ్లిన ఆమె ఈ మధ్యాహ్నం ఇంటికి తిరిగి వచ్చిందని.. ఆ తర్వాత ఇంట్లో ఉన్న డీజిల్‌ను పోసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్టు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే మీర్‌పేట్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని వెంటనే ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి సోదరుడు నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనకు గల కారణాలపై విచారణ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

## మనసు పెట్టి చదువు చెప్పండి పిల్లలను స్కూళ్లకు వచ్చేలా చేయండి

**- మరో 15ఏళ్లలో పాఠశాలలు మూసుకోవాల్సిందే**
**- మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోందని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు అన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న 15 ఏళ్లలో ప్రభుత్వ పాఠశాలల భవనాలు అద్దెకు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ఉద్యోగం సంపాదించడంలో చూపించే శ్రద్ధ 25 శాతం విద్యార్థులకు చదువు చెప్తే మేధావులుగా తయారవుతారన్నారు. ప్రభుత్వ పాఠశాలల పునర్నిర్మాణం చేయాల్సిందేనని, విద్యార్థుల కు నైపుణ్యతతో కూడిన విద్య అందించాలని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు అన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ప్రధానోపాధ్యాయులకు కుమార్ దీపక్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ, కార్పొరేట్ పాఠశాలల్లో డబ్బులు చెల్లించలేని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా బాధ్య తాయుతంగా
విద్యను అందించాలన్నారు. డ్యూటీ మైండ్‌తో కాకుండా బాధ్యతతో చదువు చెప్పినప్పుడే నమ్మకం కలుగుతుందన్నారు. విద్యతోనే ఏదైనా సాధించగలమని, అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సా రించిందన్నారు. ప్రైవేటు పాఠ శాలల్లో చెప్పే ఉపాధ్యా యుల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు ఎంతో నైపుణ్యం కలిగి ఉంటారన్నారు. నిర్లక్ష్యం, డ్యూటీ మైండ్ సెట్‌తో వెనుబడిపోయాయన్నారు. దౌడపల్లి ప్రభుత్వ పాఠశాలలో 90 మంది విద్యార్థులకు పది మంది ఉపాధ్యాయులు ఉండడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. సమీక్ష సమావేశం జరుగుతున్న సమయంలో ప్రధా నోపాధ్యాయులు ముచ్చటించడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకే క్రమశిక్షణ లేనప్పుడు విద్యార్థులకు ఎలా నేర్పుతారని అన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్య కోసం ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. ప్రతీ పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు డబ్బులు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. అయినప్పటికీ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థు లు ఎందుకు చేరుతున్నారని ప్రశ్నించారు. హాజరుశాతం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో మేయర్ మధుకర్, డీఈఓ యాదయ్య, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఒంటరి జంటపై దుండగుల దాడి యువతిపై సామూహిక అత్యాచారం

జిల్లాలోని హన్వాడలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఒంటరిగా ఉన్న ఓ ప్రేమ జంటపై దుండగులు దారుణానికి ఒడిగట్టారు. ప్రియుడిని బెదిరించి డబ్బులు వసూలు చేయడమే కాకుండా, బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపింది. నగర శివారులోని ఓ మైదాన ప్రాంతానికి ప్రేమ జంట వెళ్లింది. అదే సమయంలో అక్కడకు వచ్చిన దుండగులు వారిని అడ్డుకున్నారు. ప్రియుడిని భయపెట్టి ఆయన వద్దనున్న డబ్బును బలవంతంగా లాక్కున్నారు.వెంటనే అప్రమత్తమైన ప్రియుడు.. పోలీస్ సహాయం కోసం డయల్ 100కు కాల్ చేశాడు. అయితే.. పోలీసులు వచ్చేలోపే దుండగులు బాలికపై దారుణంగా సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. బాధితులను రక్షించి ప్రాథమిక విచారణ చేపట్టారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

## విజయవాడ నుంచే హజ్ ఏర్పాట్లు మంత్రి ఫరూక్ వెల్లడి

వచ్చే ఏడాది నుంచి రాష్ట్రంలోని ముస్లింలందరూ విజయవాడ నుంచే హజ్ యాత్రకు వెళ్లేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం' అని మంత్రి ఎండీ ఫరూఖ్ అన్నారు. విజయవాడ నుంచి 335 మంది హజ్ యాత్రకు బయలుదేరారు. యాత్రికులకు ప్రభుత్వం తరఫున ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నాం అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ముస్లింల సంక్షేమం, వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ, పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి ఫరూక్ అన్నారు. దేవాదాయ శాఖ కంటే ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో వక్ఫ్‌బోర్డుకు భారీగా ఆస్తులున్నాయి. కానీ.. గత ప్రభుత్వాల హయాంలో అవన్నీ నిర్వీర్యమయ్యాయి. అయితే.. ప్రస్తుత వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో ముస్లింల అభివృద్ధికి విశేషమైన కృషి జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎండీ ఫరూఖ్ మాట్లాడుతూ.. 'పేద మహిళలు, యువత కోసం ప్రత్యేకంగా కంప్యూటర్ సెంటర్లు, టైలరింగ్ శిక్షణ కేంద్రాలు ప్రారంభించాం. వీటి ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. నెల్లూరులో ముస్లిం పిల్లల కోసం ప్రత్యేకంగా కార్పొరేట్ స్థాయి పాఠశాల ఏర్పాటు చేస్తున్నాం. డీఎస్సీ పరీక్షల్లో 11 శాతం మంది ముస్లిం యువత ఉద్యోగాలు సాధించారు. మంత్రి లోకేశ్ చొరవతో ఇంటర్మీడియట్ స్థాయిలోనూ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం వల్ల విద్యార్థుల హాజరు శాతం గణనీయంగా పెరిగింది. పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన 500 మంది పేద ముస్లిం విద్యార్థులకు ప్రతిష్ఠాత్మక రెసిడెన్షియల్ కళాశాలల్లో ప్రవేశాలు కల్పిస్తున్నారు. వారి ఖర్చులను వక్ఫ్‌బోర్డే పూర్తిగా భరించనుంది.

## రంగారెడ్డి జిల్లా నేతలతో కెటిఆర్ భేటీ

**- సభ్యత్వ నమోదు తదితర అంశాలపై చర్చ**

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ అయ్యారు. హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసంలోఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం, రానున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం, కమిటీల నిర్మాణం వంటి అంశాలపై చర్చించారు. అలాగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో చేపట్టాల్సిన కార్యాచరణపై కూడా ఈ భేటీలో చర్చించారు. స్థానిక సంస్థల (పంచాయతీ, మున్సిపల్) ఎన్నికల్లో మంచి విజయాలు నమోదు చేసిన పార్టీ నేతలను కేటీఆర్ అభినందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికలకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.

## డ్రగ్స్ నిర్మూలనకు ఉమ్మడి కృషి

డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్తు అందిద్దామని సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బి. గితే పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాల సందర్భంగా శనివారం సిరిసిల్లలో నిర్వహించిన 2ఐ రన్‌లో విద్యార్థులు, క్రీడాకారులతో కలిసి పాల్గొన్నారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి పౌరుడూ బాధ్యతగల వారిగా వ్యవహరించి, డ్రగ్స్ రహిత తెలంగాణగా మార్చడంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి పక్కా ప్రణాళికతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. డ్రగ్స్ వినియోగం వల్ల మెదడు, కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ్బతినడంతో పాటు, ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తుందని చెప్పారు. అలాగే డ్రగ్స్ వినియోగం శారీరక నష్టాలకే పరిమితం కాకుండా మానసిక సమస్యలు, సామాజిక రుగ్మతలను కూడా పెంచుతుందని వివరించారు. ప్రతి విద్యార్థి , యువత యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారి మాదకద్రవ్యాల వల్ల వచ్చే అనార్థాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలలని సూచించారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరో నెంబర్ 8712671111 కి లేదా పోలీస్ వారికి సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## పెన్షన్ల పంపిణీలో నిర్లక్ష్యం

నల్లగొండ జిల్లా నకిరేకల్ మున్సిపాలిటీలో పింఛన్ల పంపిణీలో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిపై మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నకిరేకల్ మున్సిపాలిటీలో దాదాపు 3000 మంది పెన్షన్‌దారులు ఉన్నారని.. కానీ ప్రస్తుతం ఒకే కేంద్రంలో పెన్షన్ పంపిణీ చేయడం వల్ల వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎండాకాలంలో గంటల తరబడి నిలబడి పెన్షన్లు తీసుకోవడం వారికి మరింత కష్టంగా మారిందని పేర్కొన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని కనీసం నాలుగు కేంద్రాల్లో పెన్షన్ పంపిణీ చేపట్టాలని చిరుమర్తి లింగయ్య సూచించారు. బాబాసాహెబ్ గూడెం, మూసీ రోడ్, చీమలగడ్డతో పాటు అదనంగా మరో కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. అలాగే టెంట్లు, తాగునీటి సదుపాయం, కూర్చునే ఏర్పాట్లు తప్పనిసరిగా కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇలాంటి సదుపాయాలు కల్పిస్తూ సక్రమంగా పెన్షన్లు పంపిణీ చేశామని గుర్తుచేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో పెన్షన్ తీసుకోవడానికి వచ్చిన వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చిరుమర్తి లింగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు చేపట్టి, అందరికీ సులభంగా పెన్షన్ అందేలా చూడాలని డిమాండ్ చేశారు. మకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.. వెంటనే చర్యలు తీసుకొని, అందరికీ సులభంగా మరియు గౌరవంగా పెన్షన్ పంపిణీ చేయాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు.

## మందుపాతర పేలి ముగ్గురు జవాన్ల మృతి

కాంకేర్ జిల్లాలో భూమిలో ఉన్న మందు పాతరలను తొలగించే క్రమంలో ఓ మందుపాతర (ఐఇడి) పేలి ముగ్గురు జవాన్లు మృతి చెందారు. ఈ ఘటన శనివారం కాంకేర్-నారాయణ్‌పూర్ సరిహద్దు సమీపంలో జరిగింది. ఛోటేబెతియా పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీసుల బృందం మావోయిస్టులు అమర్చిన మందుపాతరలను తొలగించే క్రమంలోనే ఈ ఘటన జరిగింది. మృతి చెందిన వారు జిల్లా రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జి)లు. ఇన్‌స్పెక్టర్ సుఖ్రామ్ వట్టి, కానిస్టేబుల్ కృష్ణ కొమ్రా,
కానిస్టేబుల్ సంజయ్ గఢ్‌పాలేలు పోలీసులు ధృవీకరించారు. ఈ ఘటనలో మరొక కానిస్టేబుల్ పరమానంద్ కోమ్రా తీవ్ర గాయాలపాలయ్యారు. ఆయన ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నారు.

## సిలిండర్ ధరలు వెంటనే ఉపసంహరించాలి

**- కేంద్రానికి సిపిఎం పార్టీ డిమాండ్**

19 కేజీల వాణిజ్య గ్యాస్ సిలిండర్‌పై పెంచిన 993.50 రూపాయల అదనపు ఛార్జీని తక్షణం ఉపసంహరించుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దురాక్రమణ దాడి నేపథ్యంలో ఇప్పటికే ఒకసారి గ్యాస్ ధరలు పెంచి కేంద్ర ప్రభుత్వం వినియోగదారుల నడ్డి విరగ్గొట్టిందని పేర్కొన్నారు. ఇపుడు మరలా అమాంతం దాదాపు మరో వెయ్యి రూపాయలు పెంచి చిన్న వ్యాపారస్తులను, టిఫిన్ సెంటర్లు, చిన్న హోటళ్లను కోలుకోలేని దెబ్బతీస్తుందన్నారు. గ్యాస్ కొరత వలన ఇప్పటికే అనేక హోటళ్లు , టిఫిన్ సెంటర్లు మూతపడ్డాయి లేదా పాక్షికంగా నడుస్తున్నాయని తెలిపారు. ఫలితంగా రాష్ట్రంలో వందలాది మంది ఉపాధి కోల్పోయారని పేర్కొన్నారు. 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కోసం ఇప్పటివరకు ఆగిన కేంద్ర ప్రభుత్వం మరలా గ్యాస్ రేటు పెంచి వెన్నుపోటు పొడిచిందన్నారు. గ్యాస్ రేట్ల పెంపుదలపై ఎక్కడికక్కడ నిరసనలు తెలియజేయాలని ప్రజలకు సిపిఐ(యం) పిలుపునిచ్చింది. ఈ క్రింది డిమాండ్లపై ప్రజలంతా ఏకమై పోరాడాలని విజ్ఞప్తి చేసింది.

# బెజ్జంకి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన తోట తిరుపతి.




**కరపత్రం ప్రతినిధి బెజ్జంకి,మే3:**
సిద్దిపేట జిల్లా బెజ్జంకి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా తోట తిరుపతి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్ఐ తోట తిరుపతి మాట్లాడుతూ, మండలంలో చట్ట పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రజల సహకారంతో నేరాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని, ముఖ్యంగా మహిళల భద్రత, యువతలో అవగాహన కార్యక్రమాలపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.పోలీసులు ప్రజల మధ్య సత్సంబంధాలు నెలకొల్పేందుకు కృషి చేస్తామని, ఎలాంటి సమస్యలున్నా ప్రజలు నిరభ్యంతరంగా పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు. బెజ్జంకి మండలాన్ని ప్రశాంత మండలం గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

## హక్కుల సాధనలో యువత ముందుండాలి




**కరపత్రం ప్రతినిధి బెజ్జంకి,మే3:**
సిద్దిపేట బెజ్జంకి మండల కేంద్రంలో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 67వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్ అధ్యక్షత వహించారు.ఏఐవైఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు బోనగిరి రూపేష్ జెండా ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ, ఏఐవైఎఫ్ కు 67 ఏళ్ల సుదీర్ఘ పోరాట చరిత్ర ఉందని తెలిపారు. దేశంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధనలో సంఘం కీలక పాత్ర పోషించిందన్నారు. నాణ్యమైన విద్య, యువతకు ఉపాధి అవకాశాలు, అందరికీ ఉచిత వైద్యం కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.
రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కాపాడటంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధికి యువశక్తి ప్రధాన బలమని, యువతకు తగిన అవకాశాలు కల్పిస్తే దేశం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.
ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగెం మధు, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలమల్లు, నాయకులు రొడ్డ చరణ్, తిరుపతి,రవి, కొమరయ్య, నవీన్,రాజు, అంతటి సురేష్,నవీన్,తిరుపతి తది తరులు పాల్గొన్నారు.

## తలంబ్రాల పంపిణిలో రామకోటి రామరాజు సేవలు అమోఘం

- గజ్వేల్.ప్రముఖ జర్నలిస్ట్ వెంకటేష్
- భద్రాచల తలంబ్రాలు, కల్యాణ వస్త్రాలు అందుకున్న వెంకటేష్



**గజ్వేల్ మే 03 కరపత్రం ప్రతినిధి**
భద్రాచల సీతారాముల కళ్యానానికి గోటితో వడ్లను ఒలిచి అందించిన జర్నలిస్ట్ వెంకటేష్ కు తిరిగి ఆదివారం నాడు కల్యాణ వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను అందజేశారు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ భద్రాచల రామయ్య సేవలో పాల్గొనడం మా అదృష్టం అన్నారు. సీతారాముల కళ్యానానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి 300కిలోల గోటి తలంబ్రాలు అంధించిన ఘనత రామకోటి రామరాజుదే అన్నారు. భక్తికి మెచ్చిన భద్రాచల దేవస్థానం 100కిలోల ముత్యాల తలంబ్రాలు రామకోటి రామరాజుకు అందజేయడం అభినందనీయం అన్నారు. గోటి తలంబ్రాల్లో పాల్గొన్న భక్తులకు తిరిగి తలంబ్రాలు ఉచితంగా అందివ్వడం శ్రమతో కూడుకున్న పని అయిన భక్తితో నిర్వహిస్తున్న రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోఘం అన్నారు.

# కాంగ్రెస్ వారు బిఆర్ఎస్ లోకి ఎవ్వరూ చేరలేదు

- సర్పంచ్ శ్రీవాణి హనుమంత్-



**గజ్వేల్ మే 03, కరపత్రం ప్రతినిధి**
అక్కారంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అక్కారం గ్రామ సర్పంచ్ శ్రీవాణి హనుమంతు అన్నారు ఆదివారం అక్కారం గ్రామంలో సర్పంచ్ శ్రీవాణి హనుమంతు మాట్లాడుతూ అక్కారం గ్రామం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి కొందరు జీర్ణించుకోలేకపోవడం దురదృష్టమని, ఒక్క సింగర్ కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి పోవడం వల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టం ఏమీ లేదని, కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు వచ్చాయని అనడం అవివేకమని వారి పార్టీ వారికి కండువాలు కప్పి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలకు అన్ని విధాల సహకరిస్తున్న కాంగ్రెస్ పార్టీ, రాబోయే రోజుల్లో గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి,డీసీసీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో మండలంలోనే ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని అన్నారు, మాజీ సర్పంచ్, కొంతమంది బిఆర్ఎస్ నాయకులు ఇలాంటి అబద్ధపు ప్రచారాలను మానుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూపతిరెడ్డి రామా గౌడ్ ప్రసాద్ నీలారెడ్డి గౌలికార్ రాజు, వెంకటేష్ యాదవ్, యాదగిరి రాజు యాదవ్ రాఖీ లక్ష్మణ్ నర్సింలు నరేష్ గౌడ్ రమేష్ కిష్టయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ జన సమితి నాలుగవ ప్లీనరీని విజయవంతం చేయండి

- తెలంగాణ జన సమితి పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నీరుడి స్వామి



**గజ్వేల్ మే 03 కరపత్రం ప్రతినిధి**
మే 12వ తేదీన హైదరాబాద్ లోని జలవిహార్ కన్వెన్షన్ లో జరిగే తెలంగాణ జన సమితి రాష్ట్ర 4 వ ప్లీనరీని విజయవంతశీ చేయాలని సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ బైరీ రమేష్ అన్నారు సోమవారం గజ్వేల్ లో వద్ద యువ జన సమితి నాయకులతో మరియు జిల్లా అధ్యక్షుడు నీరుడి స్వామి తో మరియు పార్టీ కార్యకర్తలతో కలిసి ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరించారు. బైరి రమేష్ మాట్లాడుతూ "విద్యార్థి, నిరుద్యోగ సమస్యలతో పాటు తెలంగాణ అమరుల ఆకాంక్షల సాధన కొరకు పార్టీ అధ్యక్షులు ఒ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో నిరంతరం పోరాడుతున్నాం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిరంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అమలుకు కృషి చేస్తున్నాం. ప్లీనరీ వేదికగా నిరుద్యోగ సమస్య, ఫీజు రియంబర్స్మెంట్, బీసీ రిజర్వేషన్ల సాధన, సింగరేణి పరిరక్షణ, పౌరుల ఓటు హక్కును ప్రమాదంలో పడవేస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియ మీద, దక్షిణ భారతదేశానికి అన్యాయం జరిగే డీలిమిటేషన్ ప్రక్రియ మీద తీర్మానాలు రూపొందించబోతున్నాం. ఈ తీర్మానాల రూపంలో పార్టీ వైఖరిని ప్రకటించి, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకొని ప్రజలలోకి వెళ్తున్నాం" అని అన్నారుఅదే విధంగా. జిల్లా అధ్యక్షుడు నీరుడి స్వామి మాట్లాడుతూ గతంలో సిద్దిపేట జిల్లాలో ప్రొఫెసర్ కోదండరాం తో కలిసి మల్లన్న సాగర్ బాధితుల పక్షాన అనేక పోరాటాలు చేయడం జరిగిందని గుర్తుకు చేశారు అదే విధంగా తెలంగాణ అస్తిత్వం ఉద్యమ ఆకాంక్షల కోసం ఏర్పాటు చేసినటువంటి ౦జీూ పార్టీ అని గుర్తుకు చేశారు అందుకే కోదండరాం నాయకత్వంలో ఉద్యమ ఆకాంక్షల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని అన్నారు జిల్లా కార్యకర్తలు టీజేఎస్ పార్టీ నాలుగో ప్లీనరీ నీ విజయవంతం చేయగలరని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కీసరీ స్వామి మరియు పార్టీ నాయకులు అందే ప్రవీణ్ మరియు అమోస్.. బిక్షపతి మరియు తదితరులు పాల్గొన్నారు

# ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- వంటేరు ప్రతాపరెడ్డి



**గజ్వేల్ మే 03 కరపత్రం ప్రతినిధి**
ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని పరిష్కరించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పై ఒత్తిడి తీసుకురావాలని ఆదివారం నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డికి ఆశా వర్కర్లు తమ సమస్యలను తెలుపుకుంటూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ అబద్దాల పునాదుల మీద , అసత్య మాటల మీద ఏర్పడిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశ వర్కర్లకు ప్రతినెల 18 వేల రూపాయలు వేతనం ఇస్తామని మరియు వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి ఆశ వర్కర్లను మోసం చేసిన ఘనుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అధికారం వచ్చాక దఫా దఫాలుగా నిరసనలు తెలిపిన ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన కనీసం చీమకుట్టినట్లు కూడా లేదని, ఆశా వర్కర్లను పట్టించుకోవడంలేదని ఆశ వర్కర్లు వంటేరు ప్రతాప రెడ్డి గారి ముందు ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ 28 మాసాలు గడుస్తున్న ఆశా వర్కర్ల కు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. గ్రామాలలో ఆశ వర్కర్లు పసిపిల్లనుండి మొదలుకుంటే పండు ముసలమ్మ వరకు అన్ని రకాల వైద్య పరమైన, ఆరోగ్యపరమైన సహాయ సహకారాలు అందిస్తారని ప్రభుత్వానికి ప్రతినిత్యం చేదోడు వాదోడుగా ఉంటారని అన్నారు. బీపీ చెక్ అప్ మొదలుకొని గర్భిణీ స్త్రీలను కంటికి రెప్పలా చూసుకోవడం ట్యాబ్లెట్లను పంపిణీ చేయడం వృద్ధులకు వికలాంగులకు నెల నెల టాబ్లెట్లను పంపిణీ చేయడం, పుట్టిన పిల్లలకు క్రమం తప్పకుండా తేదీలతో సహా టీకాలు వేయడం, లాంటి ఎన్నో రకాల నిరంతరం ప్రజల ఆరోగ్య క్షేమం ఆశా వర్కర్లు పనిచేస్తారని అన్నారు. తమ కుటుంబాలను సైతం ఒక్కోసారి వదులుకొని ప్రజా ఆరోగ్యం కోసం ఆశ వర్కర్లు పరితపిస్తారని తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్న ఆశా వర్కర్లను కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి మోసం చేయడం చాలా దారుణమని మండిపడ్డారు. ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని వెంటాడుతామని వారికి ఇచ్చిన డిమాండ్లను లను కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి వెంటనే పరిష్కరించాలని వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు ఆశా వర్కర్లకు డిఆర్ఎస్ పార్టీ పూర్తిగా మద్దతు తెలుపుతుందని వారు భవిష్యత్తులో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్న సంపూర్ణ మద్దతు ఉంటుందని వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి వి జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, వివిధ మండలాల ఆశా వర్కర్ లు మంజుల, స్వప్న,అంజలి, గజ్వేల్ మున్సిపల్ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, ఉమర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పత్రిక దినోత్సవం

**కరపత్రం ప్రతినిధి జనగాం జిల్లా**
ప్రపంచ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు కలం ఒక ఆయుధం... గళం ఒక శక్తి. ఈ రెండింటి సమన్వయంతో సత్యాన్ని నిర్భయంగా వెలికితీసి సమాజానికి చేరవేసే మహోన్నత బాధ్యత పాత్రికేయులది. తమదైన శైలిలో భావాలను పొందికగా అల్లుతూ, నిజాన్ని ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా ప్రజల ముందుంచే ధైర్యసాహసం జర్నలిజం స్ఫూర్తి.సమాజ శ్రేయస్సే లక్ష్యంగా, స్వార్థం తెలియకుండా, తాను--మనము--జాతి అనే భేదాలు లేకుండా అహర్నిశలు కష్టపడే వారే నిజమైన పాత్రికేయులు. "నిజమే నా శ్వాస... నా బలం... నా ఆలోచన... నా ధైర్యం" అనే నిబద్ధతతో ముందుకు సాగే ప్రతి జర్నలిస్టు సమాజానికి ఒక దీపస్తంభం."ఎడారి ప్రదేశంలో ఆముదపు చెట్టే మహావృక్షం" అన్నట్లుగా, అంధకారంలో వెలుగునిచ్చే దీపంలా నిజాన్ని నిలబెట్టే వారే



పాత్రికేయులు. చీకటిలో కూడా క్రాంతిని వెలిగిస్తూ, ప్రతి అన్యాయంపై ప్రశ్నిస్తూ, ప్రజాస్వామ్యానికి కవచంలా నిలుస్తారు.
"కలం పట్టి రాయరా... నిర్భయంగా చూపరా అన్న స్ఫూర్తితో, ఎవరు చెప్పలేని నిజాలను వెలికితీసి ప్రజల ముందుంచే బాధ్యత వారిదే. ఆలోచింపజేసే పదాలు, చైతన్యాన్ని రగిలించే వాక్యాలు, సమాజాన్ని మేల్కొలిపే సందేశాలే వారి ఆయుధాలు.
నిజం కోసం ఆరాటపడే మనసు, న్యాయం కోసం నిలబడే ధైర్యం, సమాజం కోసం అంకితభావం --- ఇవన్నీ కలిసినప్పుడే ఒక నిజమైన జర్నలిస్టు రూపుదిద్దుకుంటాడు. సత్యానికి సాక్ష్యంగా, ప్రజల గళంగా, సమాజానికి మార్గదర్శిగా నిలుస్తున్న ప్రతి పాత్రికేయ మిత్రుడికి హృదయపూర్వక శుభాకాంక్షలు. సమాచార హ క్కు చట్టం పర్యవేక్షణ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రి రాజేశ్వర్ రెడ్డి



## ఇందుర్తి ఎల్లమ్మ సన్నిధిలో కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**చిగురుమామిడి,మే 03, కరపత్రం ప్రతినిధి**
మండలంలోని ఇందుర్తి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని కరీంనగర్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శివకుమార్, ప్రణీత దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి అర్చకులు, గ్రామస్థులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో న్యాయమూర్తి దంపతులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు న్యాయమూర్తి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని, గ్రామ ప్రజలందరికీ శుభం కలగాలని కోరుకున్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాకతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. కార్యక్రమంలో సర్పంచ్ చింతపూల నరేందర్, ఉప సర్పంచ్ అనిల్, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు సీనియర్ జర్నలిస్టు గాదె రఘునాథ్ రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు కంది శ్రీనివాస్ రెడ్డి, గౌడ సంఘం నాయకులు గట్టు రమేష్, బుర్ర స్వామి, ఆకుల శ్రీను, గట్టు మొగిలి, బుర్ర పరశురాములు, బత్తిని శ్రీనివాస్, కార్యదర్శి సుమంత్, వార్డు సభ్యులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# బోడుప్పల్ అశోక్ నగర్ లో హిందూ సమ్మేళనం

కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి
ఆత్మజ్ఞానంతో అడవుల్లో ఉండాల్సిన స్వాములు నేడు ప్రజల మధ్య అనైక్యత, హింస, ఈర్ష్య కారణంగా జనావాసాల్లోకి రావాల్సి వస్తోందని శ్రీనివాసనంద స్వామి తెలిపారు. బోడుప్పల్ అశోక్ నగర్ లో జరిగిన హిందూ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ, యోగివేమన, విశ్వేశ్వర స్వామి వంటి వారికి వారసులైన మనం, నలందా, తక్షశిల వంటి విశ్వవిద్యాలయాల ద్వారా అందించబడిన అద్భుతమైన సనాతన విజ్ఞానాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. చావలి శివకామేశ్వర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తాలెల్మ బి ఆర్ ఎస్ కార్యకర్త కుమారుడి వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

అందోలు మండలంలోని తాలెల్మ గ్రామా బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం రాయికోడ్ పార్టీ కార్యకర్త వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట పార్టీ సీనియర్ నాయకులు లింగా గౌడ్, రాయికోడ్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్,తాలెల్మ గ్రామ పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ పరిరక్షణ సమితి – పోచమ్మకుంట బస్తి ఆధ్వర్యంలో.. ఘనంగా హిందూ ధర్మ సమ్మేళనం

- హిందువుల ఐక్యతే శాశ్వత పరిష్కారం: సద్గురు మహదేవ్ స్వామీజీ పిలుపు
- సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి
- హిందూ ధర్మ పరిరక్షణ సమితి -- పోచమ్మకుంట బస్తి ఆధ్వర్యంలో ఘనంగా హిందూ ధర్మ సమ్మేళనం









**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, మే 3**
దేశంలో హిందువులు ఎదుర్కొంటున్న సామాజిక, సాంస్కృతిక సమస్యలకు సంఘటిత హిందూ సమాజంతోనే శాశ్వత పరిష్కారం సాధ్యమని ఆధ్యాత్మికవేత్త సద్గురు మహదేవ్ స్వామీజీ అన్నారు. శనివారం సాయంత్రం హనుమకొండ హనుమాన్ నగర్‌లోని దాసాంజనేయ స్వామి ఆలయ మైదానంలో సాయంత్రం ఆత్మకూర్ దేవేంద్ర చారి అధ్యక్షతన నిర్వహించిన హిందూ ధర్మ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. హిందూ ధర్మ పరిరక్షణ సమితి -- పోచమ్మకుంట బస్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తి, భవ్యతల సమ్మేళనంగా నిలిచింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన సద్గురు మహదేవ్ స్వామీజీకి కమిటీ సభ్యులు, జాగృతి మహిళలు కోలాటాల మధ్య, కరతాళ ధ్వనులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సద్గురు మహదేవ్ స్వామీజీ మాట్లాడుతూ.. హిందువుల ఐక్యతే భవిష్యత్తుకు బలమని స్పష్టం చేస్తూ, సనాతన ధర్మ విలువలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాల్సిన అవసరాన్ని ప్రాముఖ్యంగా ఉద్ఘాటించారు.
మహిళల పాత్ర, కుటుంబ బాంధవ్యాల పరిరక్షణ, ధర్మ సంరక్షణలో సమాజం తీసుకోవాల్సిన బాధ్యతలపై ప్రేరణాత్మకంగా మాట్లాడారు. సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలంటే ఐక్యతే ప్రధాన మార్గమని హితవు పలికారు. దేశంలో హిందువులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం సంఘటిత హిందూ సమాజ ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. హిందూ ధర్మం, భారతదేశం విడదీయరాని తత్వాలని, ఒకటి ఆత్మ అయితే మరొకటి దేహమని అన్నారు. హిందూ ధర్మం గొప్పతనం “కలిసి బ్రతకడం -- బ్రతకనివ్వడం” అనే విలువలలో ప్రతిఫలిస్తుందని చెప్పారు. ఇతర మతాలను కూడా ఆదరించి, ఆశ్రయం ఇచ్చిన విశాల హృదయం హిందూ ధర్మానిదేనని పేర్కొన్నారు. అయితే కాలక్రమేణా ఆశ్రయం పొందిన వారే ఆక్రమణ ధోరణితో హిందువులపై దాడులు, మత మార్పిడులు చేపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవాలంటే హిందువులంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ విభాగ సంపర్క్ ప్రముక్ జూలపెల్లి కరుణాకర్ రావు, రాష్ట్ర సేవిక సమితి జిల్లా నాయకురాలు వాంకుడోత్ జ్యోతి తమ సందేశంలో ప్రపంచంలోనే అత్యున్నత కుటుంబ వ్యవస్థ, వైవాహిక సంప్రదాయాలు భారతదేశానికి ఉన్నప్పటికీ ప్రస్తుతం కుటుంబ విలువలు సవాళ్లను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి సంఘటిత హిందూ సమాజం కృషి చేయాల్సిన అవసరం ఉందని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం వేలాదిగా తరలివంచిన భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో.. ఘనంగా ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం

- జర్నలిస్టులకు ఘన సన్మానం




**కరపత్రం ప్రతినిధి ఉప్పల్, మే 3**
ఉప్పల్ ప్రెస్ క్లబ్ ( ప్రింట్అండ్ ఎలక్ట్రానిక్ ) ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం ఘనంగా జరిగింది. చిలుకానగర్‌లోని నోవా బ్లాంకెట్ హాల్‌లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్డెపల్లి కిషోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, ఉప్పల్ నియోజకవర్గ బీసీ జేఏసీ నాయకులు నేర్ధం భాస్కర్‌గౌడ్, చిల్కానగర్ సీనియర్ బిఆర్ఎస్ నాయకులు జల్లి మోహన్ లు విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా జర్నలిస్టులను ఘనంగా సన్మానించి మెమొంటో డైరీ లను అందజేసి ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీఆర్ఎస్ నాయకులు నేర్ధం భాస్కర్‌గౌడ్, జల్లి మోహన్ లు మాట్లాడుతూ.. ప్రజా స్వామ్య వ్యవస్థలో మీడియా పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. నిజాలను వెలికితీసి ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని, వారి సేవలు సమాజానికి ఎంతో విలువైనవని అభినందించారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా మీడియా స్వేచ్ఛను కాపాడాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో విశేష కృషి చేసిన జర్నలిస్టులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. మెమంటోలను, డైరీలను అందచేశారు. కొంతమంది సీనియర్ పాత్రికేయులు తమ అనుభవాలను పంచుకుంటూ, యువ జర్నలిస్టులు నిజాయితీతో, బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆనంద నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లు పయ్యావుల సంతోష్, కీర్తి సంతోష్ రాజ్, జివిస్ నాగరాజు లతో పాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ ప్రభుత్వ లక్ష్యం




**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్, మే 3**
శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని డీజీపీ సి.వి. ఆనంద్ ఐపీఎస్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు నూతనంగా డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్ ను కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్. లక్ష్మణ్ యాదవ్, పుల్ల నారాయణస్వామి, తోలుపునూరి కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సైలని బాబా ఉరుసుకు భారీ ఏర్పాట్లు

- రెండు లక్షల మంది భక్తుల రాక అంచనా శాఖల సమన్వయంపై అధికారుల సమీక్ష




**కరపత్రం ప్రతినిధి వరంగల్, మే 3**
ఉగ్లాపూర్ మండలం దామెరలోని సైలని నగర్ సైలని బాబా దర్గా వద్ద ఈ నెల 10 నుంచి 12 వరకు జరగనున్న ఉరుసు ఉత్సవాలకు సంబంధించి విస్తృత ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్డీవో సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా సైలని బాబా అల్మారూఫ్ హజరత్ హమీద్ పాషా సాహెబ్ బాబా మాట్లాడుతూ.. ఉత్సవాలకు సుమారు రెండు లక్షల మందికి పైగా భక్తులు హాజరవుతారని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని పార్కింగ్ స్థలాలు,విద్యుత్ దీపాలు,ఆర్ అండ్ బి శాఖ ద్వారా బారికేడ్లు, వైద్య శాఖ వారు108 అంబులెన్స్ సేవలతో పాటు భక్తుల కొరకు క్యాంప్ నిర్వహిస్తారు. పోలీస్ భద్రత వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. భక్తుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ప్రతి బస్సు దర్గా వరకు చేరుకునేలా ఆర్టీసీ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. మూడు రోజులపాటు నిరంతరంగా బస్సు సర్వీసులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం మరుగుదొడ్లు,స్నాన గదులు మహిళలు, పురుషులకు వేర్వేరుగా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ట్రాఫిక్ నియంత్రణ,శానిటేషన్,ఆరోగ్య సేవలు,విద్యుత్ సరఫరా వంటి అంశాలపై సంబంధిత శాఖలు తమ కార్యాచరణను వివరించాయి. జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మార్గదర్శకత్వంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అధికారులు తెలిపారు. సమావేశంలో మహమ్మద్ అబ్దుల్ రషీద్, మహమ్మద్ అబ్దుల్ రెహ్మాన్(అమెర్ పాషా),షేక్ మెయిన్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాలకు భారీగా భక్తులు హాజరై సైలని బాబా ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.

## మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహంను ఎండోమెంట్ పరిధి నుంచి తొలగించాలి

- తెలంగాణ మున్నూరుకాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్



**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్, మే 3**
కాచిగూడ లోని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహంను ఎండోమెంట్ పరిధి నుంచి తొలగించి మున్నూరుకాపులకు అప్పగించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ మున్నూరుకాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం మున్నూరుకాపు పటేల్స్ ప్రతినిధి బృందంతో ఆయన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (బీసీ సంక్షేమం, అభివృద్ధి) వి.హనుమంతరావును కలిసి వినతి పత్రం అందజేశారు. అనతంతరం వి. హనుమంతరావు ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ఎండోమెంట్ పరిధిలో ఉండటంతో విద్యార్థుల సంక్షేమం, హాస్టల్ అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. ఎండోమెంట్ పరిధి నుంచి తొలగించే వరకు దేవాదాయ శాఖ ఈఓ స్థానంలో ట్రస్ట్ బోర్డు ను ఏర్పాటు చేసి మున్నూరుకాపులకు అప్పగించాలని ఆయన కోరారు. ఈ విషయంలో మున్నూరు కాపు భీష్మపితామహులు వి.హనుంతరావు చొరవ తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆర్.వి. మహేందర్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. రాజారామ్, యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.రాజ్ కుమార్ పటేల్, పి. పోచాలు శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రన్ని ప్రారంభించిన ఎంపీ డా. కడియం కావ్య




**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, మే 3**
వడ్డేపల్లి 60వ డివిజన్ లో రూ. 1 కోటి 40 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. పట్టణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వడ్డేపల్లి ప్రాంతంలో ఈ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం కావడం స్థానిక ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. సాధారణ వైద్య సేవలతో పాటు తల్లి – శిశు సంరక్షణ, టీకాలు, నిర్ధారణ పరీక్షలు వంటి సేవలు ఒకే చోట అందుబాటులోకి రావడం వల్ల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి వార్డులో అవసరమైన ఆరోగ్య సదుపాయాలను మెరుగుపరచేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కేంద్రంలో అందించే సేవలను ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలని, ఆరోగ్య పరిరక్షణలో ముందుండాలని కోరారు. ప్రజలకు ఎలాంటి వైద్య సమస్యలు ఉన్నా సమీపంలోని ఈ కేంద్రాన్ని ఆశ్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, స్థానిక కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, డిఎంహెచ్ ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బంది, ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చైర్మన్ జంగా రాఘవరెడ్డి

**కరపత్రం ప్రతినిధి కాజీపేట, మే 3**
కాజీపేట కడిపికొండలోని స్వాగత్ కన్వెన్షన్‌లో ఆదివారం జరిగిన వివాహ వేడుకలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొన్నారు. పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండలం 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



కాసర్ల నగేష్--సంధ్యారాణి కుటుంబానికి చెందిన వినయ్--సౌమ్య శ్రీల వివాహంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యసంపదలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కృష్ణ, స్థానిక 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్లు తొట్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు కోటేశ్వర్, బోయిన కుమార్ యాదవ్, గంగుల రాజిరెడ్డి, సురేందర్, సాయి రాజు, మాతంగి విలియమ్స్, మహేందర్ రెడ్డి, క్యాప్ రాజు, మాతంగి నరసింహ, విక్రమ్, మాచర్ల శేఖర్, జార్జి, డాక్టర్ ప్రభాకర్, సదానందం, మాస్, చింటూ తదితరులు పాల్గొన్నారు. అలాగే

### కష్టపడి పనిచేసే కార్యకర్తలకు
## పార్టీలో గుర్తింపు



**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్, మే 3**
పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలు తగిన గుర్తింపు ఎప్పటికి ఉంటుందని టిడిపి జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులు అన్నారు. పొలిట్ బ్యూరో సభ్యునిగా శనివారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆర్టీసీ కార్మిక పరిషత్ ప్రధానకార్యదర్శి, జేఏసీ కో కన్వీనర్ బి. యాదగిరి ఆధ్వర్యంలో పార్టీ ప్రతినిధులు ఆయనను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు ఎంకే బోస్, బి.యాదగిరి, ధనరాజ్, సుదర్శనం, ఇంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.